నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 06, డిసెంబర్ 2023 పేజీలు: 04




# నాడు బూర్గుల.. నేడు రేవంత్ రెడ్డి

## 71 సంవత్సరాల తర్వాత

### ఉమ్మడి పాలమూరు జిల్లాకు సీఎం పదవి

- హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి జిల్లా ప్రజలు..

ఉమ్మడి మహబూబ్‌గర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)-చారగొండ వెంకటేష్ డిసెంబర్ 5:

భారతదేశానికి 76 స్వాతంత్ర దేశంలో 1952 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొదటి సారిగా ఆనాటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నాయకుడు 71 సం. క్రితం బూర్గుల రామకృష్ణ ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా బాధ్యతలు స్వీకరించి ఆనాడు ఈ జిల్లా ఘనతను కీర్తి పటాకంలో నిలిపారు. తిరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రిగా

మిగతా 2లో..

# యశస్విని గెలుపు మార్పునకు మలుపు



తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 05:

పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి గెలుపు నియోజకవర్గ మార్పుకు మలుపు అని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరావత్ సోమన్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పాలకుర్తి ఎమ్మెల్యేగా బరిలో నిలిచి భారీ మెజారిటీతో గెలుపొందిన మామిడాల యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు డాక్టర్ బానోతు చిరంజీవి ఆదేశాల మేరకు మంగళవారం ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో నిదుబ్బ తండాలో సంబరాలు నిర్వహించారు. ఆనందోత్సాహాల నడుమ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ సందర్భంగా విమల, సోమన్నలు మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని, తొలిసారి ఎంతో భవిష్యత్తు ఉన్న యువతికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నూతన ఎమ్మెల్యే అంకితభావంతో పనిచేయాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే మంచి పేరు మిగతా 2లో..



# నాడు బూర్గుల.. నేడు రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రస్తుత నాగర్ కర్నూల్ జిల్లాలోని వంగూరు మండలం గ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిపిసిసి రేవంత్ రెడ్డి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేసి ఏఐసీసీ నేత సోనియా గాంధీ రాహుల్ ప్రియాంక గాంధీ ఖర్గేల సూచనలు సలహాలతో పార్టీని  ముందుకు తీసుకెళ్లి రాష్ట్రంలో అన్యూహ పరిణామాల మధ్యన రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియ మ్మ రుణం తీర్చుకునే తరుణం ఆసన్న మైందని ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయ త్నంలో సఫలీకృతం అవుతూ.. మరొక్క సారి ఉమ్మడి పాలమూరు జిల్లా కీర్తి ప్రతిష్టలను కాపాడే విధంగా రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి బాధ్యతలు తీసుకో వడం ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు అచ్చం పేట నియోజకవర్గం ప్రజలు ఆనంద డోలహాలలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### నల్లమల్ల ప్రాంతం కీర్తి ప్రతిష్ట..

నల్లమల్ల ప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది ఏఐసిసి అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి నాయకుల సహకారంతో ముక్తకంఠంగా రేవంత్ సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని ఏకైక నినాదాన్ని డిమాండ్ ను ఏఐసిసి అధిష్టానికి పంపించి అతి తక్కువ కాలంలో ముఖ్యమంత్రి పదవి దక్కించుకోవడం నాగర్ కర్నూలు జిల్లా అచ్చం పేట నియోజకవర్గా నికి సాధ్యమైందని గ్రామ గ్రామాన ప్రజలు చర్చించుకుంటున్నారు. మా ప్రాంతానికి చెందిన వ్యక్తి సీఎం కావడం నల్లమల ప్రజలు స్వాగతం పలుకుతూ అచ్చంపేట అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి దారులు ఏర్పడుతు న్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రేవంత్ రెడ్డిని సీఎం చేయాలి

## అమ్రాబాద్ మండల కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం

ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి-(నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 5

9సంవత్సరాల కేసీఆర్ పాలనను వారి అవకతవకలను ఎండగట్టి ప్రజల్లో ధీరుడు అనిపించుకున్న రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని అమ్రాబాద్ మండల కో ఆప్షన్ మెంబర్ రహీం మరియు నాగర్ కర్నూల్ డి సి సి కార్యదర్శి సంబు వెంకటరమణ మంగళ వారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఎన్నో కష్టనష్టాలు గూర్చి కెసిఆర్ పెట్టిన బాధలను అనుభవించి కెసిఆర్ చేసిన తప్పిదాలను ప్రజలకు తెలియపరచి సరి దీటుగా నిలిచిన ధీరుడు రేవంత్ రెడ్డి అని, మీ గౌరవాన్ని నిలుపుకోండి ఆనాడు రాజశేఖరరెడ్డి ఏ విధంగానైతే కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసి పైకి లేపాడు ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ విజయానికి  వెన్నెముకల నిలబడ్డాడు కాబట్టి నలుగురు నవ్వకుండా ఏకగ్రీవంగా అధిష్టానానికి నచ్చజెప్పి రేవంత్ రెడ్డి నీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివాజీ, లోకనాథం, కొండపల్లి వెంకటయ్య, పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు 9 సంవత్సరాల కేసీఆర్ పాలనను వారి అవకతవకలను ఎండగట్టి ప్రజల్లో ధీరుడు అనిపించుకున్న రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి విభాలని వారు కోరారు ప్రజాభిప్రాయానికి ఎదురులే సాహసం చేయొద్దని పత్రికా సమావేశంలో తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌరవమైన పదవులు తీసుకుని ఉత్తమ సలహాలు ఇచ్చుకుంటూ గౌరవాన్ని నిలుపుకోవాలని కాంగ్రెస్ పటిష్టతకు పాటుపడాలని కోరారు కడియం శ్రీహరి ఒకటే సంవత్సరం ఉంటుందని చెప్పిన కాంగ్రెస్ పార్టీని 130 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇది కడియం శ్రీహరి పుట్టకముందే కాంగ్రెస్ పార్టీ పుట్టిందని కడియం శ్రీహరి గారికి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని పత్రికా సమావేశంలో తెలిపారు.

# యశస్విని గెలుపు మార్పునకు మలుపు

(మొదటిపేజీ తరువాయి..)

తెచ్చుకోవాలని తెలిపారు. యశస్విని రెడ్డి అత్తామామలు ఝాన్సీ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డి లు ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. వారి సేవా పరంపరను యశస్విని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్, అధ్యక్షులు విశ్వనాధ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ధరావత్ దేవేందర్ నాయక్,బిచ్చా నాయక్,  వాసు నాయక్, దేవేందర్ నాయక్, శ్రీను నాయక్,భీమా,  ధరావత్ జమున,ధరావత్ లక్ష్మి, పోనా నాయక్, మంగళపల్లి యాకయ్య, సుజాత, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా నిలవాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 05:

బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు నరుకుటి సంతోష్ తెలిపారు. తొర్రూర్ నివాసి సిరిగిరి రవి మహారాష్ట్రలోని సోలాపూర్ లో అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం భౌతిక కాయాన్ని స్వగ్రామం రేపోణికి తీసుకువచ్చారు. బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం సంస్థ ప్రతినిధులు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. సంతోష్ మాట్లాడుతూ.. నిరుపేద బేడ బుడగ జంగాల కుటుంబానికి చెందిన రవికి ఆరుగురు కుమార్తెలు ఉన్నారని, జీవనోపాధి నిమిత్తం మహారాష్ట్రకు వెళ్లి కూలీ పనులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని తెలిపారు. ఈ క్రమంలో రవికి ఫిట్స్ వచ్చి కాలంగా మృతి చెందాడని తెలిపారు. కుటుంబ పెద్ద కాలం చేయడంతో ఆడబిడ్డల పరిస్థితి దయనీయంగా మారిందని,  దాతలు స్పందించి సదరు పేద కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో సంస్థ జిల్లా అధ్యక్షులు చలపతిరావు,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి సతీష్,  ముఖ్య సలహాదారు రేబెల్లి సోములు,కొండలు, బాబురావు,సమ్మన్న తదితరులు ఉన్నారు.



# ప్రొఫెసర్ కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన టీజేఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి భూక్య దర్గయ్య

తొర్రుర్-(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 05:

తెలంగాణ జన సమితి రాష్ట్ర ఆధ్యక్షులు ప్రొపెసర్ కోదండరాం సర్ కు శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాలకుర్థి నియోజక వర్గా టీజేఎస్ ఇంఛార్జీ బుక్యా దర్గాయ్య నాయక్ విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ  నూతన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీల ను ఏకం చేసి తెలంగాణ విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్రాన్ని సాధించే దిశలో క్రియాశీలక పాత్ర వహించిన విద్యావంతుడు మేధావి ప్రొఫెసర్ కోదండ రాం సార్‌కు కిలక పదవి రావలని,మీ పై నమ్మకం పెట్టుకున్న విద్యార్థులు మేధావులు ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేరుతాయని అన్నారు.

